# తన ప్రభుత్వము కొరకు దేవుడు ప్రవక్తలను ఉపయోగించుట

## God's Use of Prophets for His Sovereignty

## ఉపోద్ఘాతము

లేవీయ యాజకత్వ కాలము, ఈ పాఠము కొరకైన సందర్భము. మోషే నుండి మెస్సీయ వరకు భూమిమీద ఉన్న ప్రజల జీవితములలో దేవుడు తన నిత్యరాజ్య మును ఎలా నిర్వహిస్తున్నాడో అర్థము చేసికొనుట ప్రధాన లక్ష్యము. ఈ పాఠము కొరకైన ఇదే లక్ష్యముతో నాలుగు నుండి తొమ్మిది పాఠములలో ఒకే ఆలోచన యొక్క వరుస క్రమములో వేదాంత అంశములు తెలియజేయబడినవి; అయితే ప్రతి పాఠము యొక్క గురి, దేవుని పరలోక కుటుంబములో పిల్లలను కలిగియుండుటకు దేవుడు ఉపయోగించిన ప్రత్యేక సాధనమును గూర్చినదైయున్నది. "సకలజనుల మర్యాద చొప్పున" 1 సమూయేలు 8:5, రాజు కావలెనను ఇశ్రాయేలు కోరికను దేవుడు తీర్చి నప్పటికి, **తన సర్వోన్నతపాలనను కాపాడుటకు దేవుడు ప్రవక్తలను ఎలా ఉపయో గించినాడో చూపించుట ఈ పాఠము యొక్క గురి.** ఆయన ఇశ్రాయేలీయుల మీద రాజుగా నియమించిన వారితో కలిపి, భూమిమీద రాజులందరిపైన దేవుడు రాజై యున్నాడు. మన ప్రభువైన యేసుక్రీస్తుపై కూడ ఆయనే ప్రభువులకు ప్రభువు (1 కొరింథీ. 15:27; 1 తిమోతి 1:17; 6:13-16).

యేసు, మోషే వలె దేవుడు ఎత్తిపట్టిన ప్రవక్త. యేసు, లేవీయ యాజకత్వ కాలములో జీవించి మరణించినవాడు. ఆయన సందేశము మరియు పని దేవుడు మోషేకు, ఇశ్రాయేలీయులకు ఇచ్చిన నిబంధనలను **కొట్టివేయుట కాదు** గాని **నెర వేర్చుటయైయున్నది.** దయచేసి మత్తయి 5:17-20; రోమా 8:3, 4 చదవండి. ఇశ్రాయే లీయులు తమ మనస్సులు, హృదయములలో ఆయన రాజ్యమును కలిగియుండి కొనసాగుటకు దేవుడు మోషేను, యేసుక్రీస్తును ప్రవక్తలుగా ఉపయోగించుకొనినాడు. దేవుని చిత్తమునకు తమ్మును తాము తగ్గించుకొనునట్లు ప్రజలకు బోధించుట ప్రవక్తల పనియైయున్నది. వారు అజ్ఞానము వలన చేసిన పాపము, దేవుడు ప్రవక్తల ద్వారా ముందుగా చెప్పినదానిని నెరవేర్చినదని పేతురు ఇశ్రాయేలీయులకు చెప్పినాడు (అపొ. కార్య. 3:17, 18). మోషే నెబో పర్వతముపై మరణించక ముందు క్రీస్తును గూర్చి మోషే ద్వారా చెప్పించిన క్రింది ప్రవచనమును ఆయన వారికి జ్ఞాపకము చేస్తున్నాడు (ద్వితి. 18:15, 16; 34:5-8).

*మోషే ఇట్లనెను-ప్రభువైన దేవుడు నావంటి యొక ప్రవక్తను మీ సహోదరులలో నుండి మీ కొరకు పుట్టించును; ఆయన మీతో ఏమి చెప్పినను అన్ని విషయములలో మీ రాయన మాట వినవలెను. ఆ ప్రవక్త మాట విననివాడు ప్రజలలో ఉండకుండ సర్వ నాశనమగుననెను. మరియు సమూయేలు మొదలుకొని యెందరు ప్రవక్తలు ప్రవచిం చిరో వారందరు ఈ దినమును గూర్చి ప్రకటించిరి. ఆ ప్రవక్తలకును, దేవుడు అబ్రా హాముతో- నీ సంతానమందు భూలోకవంశములన్నియు ఆశీర్వదింపబడునని చెప్పి మీ పితరులతో చేసిన నిబంధనకును, మీరు వారసులైయున్నారు. దేవుడు తన సేవకుని పుట్టించి, మీలో ప్రతివానిని వాని దుష్టత్వమునుండి మళ్లించుట వలన మిమ్ము నాశీర్వదించుటకు ఆయనను మొదట మీ యొద్దకు పంపెనని చెప్పెను. అపొ. కార్య. 3:22-26*

మోషే, యేసుక్రీస్తును గూర్చి ఇశ్రాయేలీయులకు ప్రవచించినాడు. యోవేలు ప్రవక్తకు దేవుడిచ్చిన సందేశమును గూర్చి యేసు కూడ ప్రవచించినాడు. దేవుని నుండి వచ్చిన ఈ సందేశము, కాలము యొక్క అంత్యదినములలో ఆయన పరిశుద్ధాత్మ యొక్క అద్భుతమైన పనిని గూర్చినది (యోవేలు 2:28; యోహాను 7:37-39; అపొ. కార్య. 2:17). దేవుడు, ఆయన కోరుకొనిన స్థాయిలో తన ప్రజలలో ఆయన రాజ్యమును నిర్వర్తించు తన గురిని నెరవేర్చుకొనుట కొరకు, సంఘము అను "ఆత్మీయ ఇశ్రా యేలు"ను పరిశుద్ధపరచు కార్యక్రమములో నడిపించుట కొరకు పరిశు ద్ధాత్మకు మార్గమును సిద్ధపరచుటకు ఆయన తన కుమారుని భౌతిక ఇశ్రాయేలు నొద్దకు పంపించినాడు (1 పేతురు 1:1, 2; యాకోబు 1:2). ఈ అధ్యయనము తరువాత పాఠములో తెలియజేయ బడుతుంది.

దేవుని కొరకు ఇశ్రాయేలీయులతో మాట్లాడిన మొదటి ప్రవక్త మోషే మరియు లేవీయ యాజకత్వపు యుగ సమయములో యేసుక్రీస్తు చివరి ప్రవక్తయైయున్నాడు. మిద్యానులో "మండుచున్న పొద" నుండి తన కొరకు ఇశ్రాయేలీయులకు ప్రవక్తగా ఉండుటకు దేవుడు మోషేను పిలిచెను. మోషేకు దేవుడిచ్చిన సందేశము ఇశ్రాయేలీ యుల కొరకైనది. ఇశ్రాయేలీయులను గూర్చిన దేవుని కథ మనము చదువుచుండగా, మనము మనస్సులో ఉంచుకొనవలసిన సూత్రమిది. ప్రజలతో మాట్లాడుటకు దేవుడు ప్రవక్తలను ఉపయోగించినాడు. ప్రవక్త ప్రజలలో ఒకడు; కాబట్టి సందేశము ప్రవక్తకు కూడ వర్తిస్తుంది. ప్రవక్త మాట్లాడుచున్న పరిస్థితుల యొక్క అవగాహనను దేవుడు మనకివ్వటం, మనము వినాలని కోరుకొనవలెను. ఈ వివరణాత్మక సందేశమును ఉపయోగించుట ద్వారా, ఇశ్రాయేలీయులు ఇలా ఉన్నామని వారనుకొంటున్నట్లుకాక నిజముగా వారు ఉన్నట్లు వారితో దేవుడు మాట్లాడుట మనము వింటాము.

బైబిలు విద్యార్థులు తరచుగా, దేవుని ప్రవక్తల ద్వారానో, యాజకుల ద్వారానో, రాజుల ద్వారానో లేక బోధకుల ద్వారానో మంత్రింపబడి, దేవుని మరచిపోయినట్లు కనిపిస్తారు. "నీవు మాతో మాట్లాడు మేము విందుము; దేవుడు మాతో మాట్లాడిన యెడల మేము చనిపోవుదుము" నిర్గమ. 20:18 అని చెప్పినప్పుడు ఇశ్రాయేలీయులకు ఉన్న అదే సమస్యను మనమిప్పుడు కలిగియున్నాము. ప్రజలు, దేవుని మాట వినుటకంటె, దేవుని కొరకు మాట్లాడుతున్నామని చెప్పుకొను

వ్యక్తి యొక్క మాట వినుటకు బాగా అలవాటుపడినట్లు కనిపిస్తుంది. అది అలా ఎందుకు జరుగుతుంది?

అబ్రాహాము దేవుడే క్రైస్తవుల ఏకైక దేవుడైయున్నాడు. ఆయన మన తండ్రి కూడ. ఆయన మనతో మాట్లాడవలెనని కోరుకుంటున్నాడు, కాబట్టి మనమాయన మాట వినుట నేర్చుకొనవలెను. క్రైస్తవులు, నిత్యజీవము కొరకు నిరీక్షణ కలిగి ఉంటారు. మన నిరీక్షణ "దేవుని ఎరుగుట"పై ఆధారపడి ఉండవలెను; నిత్యజీవము నకు ఇది ఒక నిర్వచనము (యోహాను 17:3; 1 కొరింథీ. 1:21). కేవలం మరొక మానవుని మాటలు వినుట ద్వారా దేవుని ఒక వ్యక్తిగా మనమెరుగలేము. పరిశుద్ధాత్ముడు ప్రభావితము చేసిన కొంతమందిచేత వ్రాయబడిన సాహిత్యము ద్వారా దేవుడు మనతో మాట్లాడుతాడు. ఈ వరుస పాఠముల యొక్క సంపూర్ణ గురి, క్రైస్తవులు తమకు తాము బైబిలు చదువుకొనుటకు ప్రోత్సాహించుట. మనము, చదివి, అర్థము చేసికొని, నమ్మి, మనము అర్థము చేసికొనిన దానిలో విశ్వాసము కలిగియుండవలెనని నిర్ణయించుకొను సామర్థ్యము కలిగియున్నాము. ప్రవక్తల ద్వారా ఇశ్రాయేలీయులతో దేవుడు మాట్లాడుట వినుట ద్వారా మనము దేవుని గూర్చి మరెక్కువ తెలిసి కొనవచ్చును.

దేవుని పరలోక రాజ్యములోనికి వారి స్వంతముగా "తెరువబడిన విశ్వాస ద్వారము" కలిగిలేని ప్రజలను సాతానుడు అవకాశముగా తీసికొంటాడు. దేవుని రాజ్యపు ద్వారమును సాతానుడు మూసివేస్తాడు మరియు వివిధ రకముల మతములను రూపిస్తాడు. "మూసి ఉన్న ఇశ్రాయేలీయుల విశ్వాసద్వారము" విగ్రహారాధనకు జన్మనిచ్చినది. ఇశ్రాయేలులో విగ్రహారాధన తీవ్రమైన వ్యాధి అయింది (నిర్గమ. 32:23). దేవుడు ప్రజలను దీవించుటకు, లేవీయ యాజకత్వము ద్వారా ఆయనను సమీపించు మార్గమును ప్రజలకు అందించినాడు. వారు విగ్రహాల వైపునకు తిరిగినప్పుడు, వారికి "అందుబాటులో" ఉండునట్లు ప్రవక్తలను ఉపయోగించినాడు. కొంతమంది ప్రవక్తలు యాజకుల కంటె గొప్పవారిలాగా దేవుని సమీపించుటకు అనుమతింపబడినారు. మోషే తరచుగా దేవుని కొరకు ప్రజలతో మాట్లాడినాడు; మరియు అతడు ప్రజల తరపున దేవునికి విన్నవించినాడు. నిర్గమ. 32:15-35 చూడండి.

## పాఠము

సమూయేలు చివరి న్యాయాధిపతిగా మరియు బాల్యము నుండి చురుకైన ప్రవక్తగా కూడ దేవునికి సేవచేసినాడు (1 సమూయేలు 7:5, 6). "ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో నుండి బయలుదేరి వచ్చిన 480వ సంవత్సరమునందు అనగా సొలొమోను (దేవుని రాజ్యముపై) ఇశ్రాయేలీయులను ఏలిన నాలుగవ సంవత్సర మందు... అతడు యెహోవా మందిరమును కట్టింపనారంభించెను" 1 రాజులు 6:1; 1 దిన. 28:5. అరణ్యములో దేవుడు ఇశ్రాయేలీయులను ఉంచిన 40 సంవత్సరములు మరియు సౌలు, దావీదులు ఒక్కొక్కరు పరిపాలించిన 40 సంవత్సరములు తీసి వేయుట ద్వారా, యెహోషువ ఇశ్రాయేలీయులను యొర్దాను నది దాటించిన దగ్గర నుండి సమూయేలు ప్రవక్తగా పనిచేసినంత వరకు ఇది సుమారు మూడు వందల సంవత్సరముల కాలమవుతుంది. ఈ చరిత్ర కాలములో ఆయనను గూర్చి మరియు ఇశ్రాయేలీయులను గూర్చి దేవుని కథనుండి మనము యెక్కువ నేర్చుకొంటాం. యెహోషువ, న్యాయాధిపతులు గ్రంథములను మనము చదువుతూఉండగా విరోధి యైన సాతానును మన మనస్సునందుంచుకొనవలెను. ఇశ్రాయేలు జాతి యొక్క మొదటి మూడు వందల సంవత్సరముల కాలములో, ఇశ్రాయేలీయులకు మరల మరల జరుగు జీవిత విధానమును మనము కనుగొంటాము. యెహోషువాతో, న్యాయా ధిపతులతో ఆయన చేసినట్లుగా, వారు భద్రత కలిగిన గృహములు, పొలములు కలిగియున్న స్థితిలో ఉండునట్లు మరియు ఒక దేశముగా, భద్రతగల స్వయంపాలిత ప్రాంతముగా ఉండునట్లు, దేవుడు వారికి సహాయము చేసి నడిపించినాడు. ఆత్మీయ, జాతీయ రెండు విధాల వారిని నడిపించుటకు రూపింపబడిన పనిచేయు యాజకత్వ మును దేవుడు వారికి ఇచ్చినాడు. ధర్మశాస్త్రము, వారికి జాతీయ మరియు ఆత్మీయ చట్టమువలె పనిచేసినది (సంఖ్యా. 1:16; 3:11; 18:1-32; యెహోషువా 21:1-3). ఈ చట్టములు ప్రస్తుతరాజ్యాంగ చట్టములవలె కొంతవరకు పనిచేసినవి. ఉదాహ రణకు, యుద్ధ సందర్భములో ఏది, ఎలా చేయవలెను. ద్వితి. 20:1-4 చూడండి.

"బాలుడైన సమూయేలు ఏలీయెదుట యెహోవాకు పరిచర్య చేయుచుండెను. ఆ దినములలో యెహోవా వాక్కు ప్రత్యక్షమగుట అరుదు, ప్రత్యక్షము తరచుగా తటస్థించుట లేదు" 1 సమూయేలు 3:1. దేవుని ప్రవక్తగా సమూయేలు మొట్టమొదటి పని దేవుని ప్రధానయాజకుడైన ఏలీతో మాట్లాడుట. తన కుమారులను క్రమపర చుటలో అతడు తప్పిపోయినాడు. దయచేసి 1 సమూ. 3:10-21 చదవండి. అలాగే "క్రైస్తవ సమాజము" అని పిలువబడివారు, వారి సహవాసములో నుండి అక్రమస్తులను తీసివేయుటకు యేసు ఆజ్ఞల ద్వారా జీవించుటలో తప్పిపోయినారు. కాబట్టి ఇశ్రాయే లీయులు, పిల్లలకు తండ్రిగా ఉన్న ప్రధానయాజకుని ద్వారా చెరుపబడినారు. దేవుడు తన నిబంధనలో వాగ్దానము చేసిన వాటన్నిటి ప్రకారము ఇశ్రాయేలీయులకు చేసి నాడు. ఆ నిబంధనల ప్రకారము, వారి జాతిని, వారి జీవితములను నిర్వహించుటకు కావలసినంత కాలము దేవుడు వారిని విడిచిపెట్టినాడు. అయినప్పటికి, ఆత్మీయ, జాతీయ నాయకత్వము చెడిపోయినప్పుడు, ప్రవక్తయైన సమూయేలును ఉపయో గించుట ద్వారా దేవుడు తన అధికారమును అడ్డుపెట్టినాడు. అతడు "సూర్యుని క్రింద" జీవించినంత కాలము దేవునికి సేవచేసినాడు.

దేవుడు మోషేను ఉపయోగించుకొనినట్లుగా సమూయేలును అనేక విధము లుగా వాడుకొనినాడు. అది అన్యోన్య సంబంధము అయితే "ముఖాముఖీగా" కాదు. ఇతర దేశస్తులవలె రాజు కావలెనని ఇశ్రాయేలీయులు అడిగినప్పుడు దేవునికి సమూ యేలునకు మధ్య జరిగిన నాటకమును గమనించండి. 1 సమూయేలు 8:6-9 చూడండి. దేవుడు, యెహోషువాను ఉపయోగించుకొనినట్లుగానే ఫిలిస్తీయులకు వ్యతిరేకముగా యుద్ధములు నడుపుటకు సమూయేలును కూడ ఉపయోగించు కొనినాడు (1 సమూయేలు 7:5-13). నాయకులను నియమించుటకు "వంశానుక్రమ పద్ధతిని" ఉపయోగించినప్పుడు, నిర్ణయములో సమూయేలు ఒక తప్పు చేసినాడు. న్యాయాధిపతులుగా అవిధేయులైన తన ఇద్దరు కుమారుల నియామకము, వారి "పాపములన్నిటిని మించిన కీడు" చేయుటకు ఇశ్రాయేలీయులను ప్రేరేపించినది (1 సమూ. 8:1-5; 12:19).

దేవుడు ఇశ్రాయేలీయులకు రాజుగా బలమైన ధైర్యముగల ఒక వ్యక్తిని ఇచ్చి నప్పటికి, రాజ్య వ్యవహారములు నడుపుటకు దేవుని విశ్వసించుటకు, సౌలుకు దేవుని యందు తగినంత విశ్వాసము లేదు. ఈ విధమైన సమస్య, ఇశ్రాయేలు చరిత్రలో మరల జరుగు మరొక వాడుక పద్ధతి అయినది. సర్వసన్నద్ధమైన సైన్యముతో ఉన్న రాజు, యాజకత్వముపై కూడ పాలింప శక్తికలిగినవాడైనాడు. ఎక్కడైతే రాజు, యాజకుడు ఇద్దరు స్వచిత్తులైనారో అక్కడ ప్రజలు బహు శ్రమ పొందినారు.

తరువాత రాజుగా అందుబాటులో ఉన్న మంచి వ్యక్తిని దేవుడు ఎన్నుకొనినాడు, అయితే దావీదు కొన్నిసార్లు దేవుని అధికారమును నిర్లక్ష్యము చేసినాడు. సమూయేలు ద్వారా సౌలును గద్దించినట్లే దేవుడు ప్రవక్తయైన నాతానును ఉపయోగించుట ద్వారా దావీదును గద్దించినాడు (1 సమూయేలు 15:16, 22, 23; 2 సమూయేలు 12:7-13). 1 రాజులు 1:28-34లోని దృశ్యము, ఆయన రాజ్యము యొక్క భౌతిక రూపమును నిర్వహించుటకు దేవుడు ఉపయోగించిన మూడు తత్వములను బయలుపరచినది. దేవుని ప్రజలపై దావీదు రాజు; లేవీయ యాజకత్వమునుండు సాదోకు ప్రధాన యాజకుడు మరియు నాతాను ప్రవక్త. వీరిని దేవుడు పరలోకము నుండి తన పాలన కొరకు ఉపయోగించుచున్నాడు. మెస్సీయ రాకకు తగిన సమయము వచ్చువరకు యాకోబు సంతానమును కాపాడుటకు, నడిపించుటకు; దేవుడు ఇశ్రాయేలీయుల దేశమును, లేవీయ యాజకత్వమును మరియు ప్రవక్తలను తనకు సాధనములుగా ఉపయోగించుకొనినాడు. ఇదే దృశ్యములో, ఆయన నిత్య ఆత్మీయ రాజ్యము కొరకు ఆయన కుమారులు, కుమార్తెలుగా దేవుడు "వాగ్దాన పిల్లలను" కొనసాగించినాడు. రోమా 2:28, 29; 9:6-8; 11:1-6; చూడండి. 2 సమూ. 1, 2. రాజులు మరియు 1, 2 దినవృత్తాంతములో రాజులు మరియు వారి చర్యలను గూర్చిన మిగిలిన దేవుని కథ తెలియ జేయబడినది.

ఈ పాఠము యొక్క గురి రాజుల చరిత్రను తెలియజేయుట **కాదు;** అయితే అది రాజుల చారిత్రక సందర్భమునందున్నది, దేవుడు ప్రవక్తలను ఉపయోగించుటను మనమర్థము చేసికొనవచ్చును. దేవుడు తను నియమించిన రాజులపై తానే రాజై యున్నాడు. ఐగుప్తులో "దేవుడు సర్వశక్తిమంతుడు" అను ఆయన శక్తిని బయలుపరచిన లేక అరణ్యములో నలభై సంవత్సరముల కాలములో వివిధ సమయములలో ఇశ్రాయే లీయులపై తన శక్తిని ఎలా ప్రదర్శించినాడో, ఆ విధానములో పరిపాలించుట దేవునికి సాధారణమైన పని. అయితే, "వాగ్దాన పిల్లలు" ఆయనకు నిత్యపిల్లలుగా ఉండునట్లు ఆయన ఉద్దేశమునకు ఇది పనిచేయలేదు. ప్రజల మనస్సులు, హృదయములలో తన రాజ్యమును నిర్వహించుట కొరకు, ఇశ్రాయేలు జాతిపై దేవుడు తన అధికారమును ఎలా నిర్వహించినాడో అర్థము చేసికొనుట, ఈ వరుస పాఠములలో పాతనిబంధన అధ్యయనములన్నిటిని విపులముగా తెలిసికొను గురియైయున్నది.

మనము కథలను చదువుచుండగా మన మనస్సులో ఉంచుకొనవలసిన విషయ మిది. వ్యక్తిగత వృత్తాంతములను చదువుచుండగా, "సౌలు, దావీదు మరియు ఇతర రాజులందరితో దేవుడేమి చేయుచున్నాడు?" అని మనమడుగవలసియున్నది. ఆ తరువాత మనము, "తన పిల్లలుగా ఉండుటకు మన సృష్టిలో ఆయన చేయు చున్నది ఆయన ఉద్దేశమునకు ఎలా పనిజేయు చున్నది?" అని అడుగవలెను. మిగిలిన ఈ కథనందు "దేవుడు సర్వశక్తిమంతడు" అని చూపించుటకు అనేకమంది ప్రవక్తలను గూర్చి ఆలోచించవలెను. ప్రవక్తల ద్వారా మాట్లాడిన, మన తండ్రియైన అదే దేవుని, క్రైస్తవులు గుర్తుంచుకొనవలసిన అవసరమున్నది. ఆయన దయగలవాడు, దీర్ఘశాంతుడు మరియు ప్రేమాస్వరూపి అయితే "ఇసుక మీద గీత" ఉన్నది, దానిపై మన అడుగు మోపరాదు (హెబ్రీ. 12:28, 29). మనము ప్రవక్తలను మన ఆలోచనలలో ఉంచి అనగా బ్రాకెట్‌లో పెట్టి క్రింది పరిస్థితులలో మాట్లాడుతున్న సర్వశక్తిమంతుడైన దేవుని మాటలు వినుటకు ప్రయత్నించుదము.వివిధ రకములైన ప్రజలకు అపొస్తలు డైన పౌలు సువార్త బోధిస్తూ ఉండగా ఉపయోగించిన సాధనమే బ్రాకెటింగ్ 1 కొరింథీ. 9:19-23 చూడండి. అతడు బ్రాకెట్‌లో పెట్టాడు; అనగా వివిధ విశ్వాసాలతో ఉన్న ప్రజలతో సంభాషించుటకు తన వాస్తవ విశ్వాసమును అతడు ప్రక్కన పెట్టినాడు. తర్కములను తప్పించుకొనుటకు సువార్తికులు ఈ సాధనమును వాడవలెను.

1. "ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా అతనికి రెండు మారులు ప్రత్యక్షమై .....సొలొమోను హృదయము ఆయన యొద్దనుండి తొలగిపోయెను.... యెహోవా అతని మీద కోపగించెను" 1 రాజులు 11:9, 10. దేవుడు ప్రవక్తయైన అహీయాను యెరొబామునొద్దకు ఈ వర్తమానముతో పంపెను; "సొలొమోను చేతిలోనుండి రాజ్యమును కొట్టివేసి

పదిగోత్రములను నీకిచ్చెదను. అయితే నా సేవకుడైన దావీదు నిమిత్తమును నేను యెరూషలేము పట్టణమును కోరుకొనినందునను ఇశ్రాయేలీయుల గోత్రములలోనుండి వానికి ఒక గోత్రమును ఉండనిత్తును" 1 రాజులు 11:33. సొలొమోను పాలనలో అది జరుగలేదు; అయితే ఆయన మరణించినప్పుడు దేవుడు దేశమును రెండుగా విభజించినాడు. సొలొమోను కుమారుడైన రెహబాము యూదా (బెన్యామీను గోత్రమును కూడ కలుపుకొని) యొక్క రాజు (1 రాజులు 12:23).

2. దేవుడు యెరొబామును ఇశ్రాయేలు రాజుగా చేసినాడు, అతడు వెంటనే పది గోత్రములకు దేవతలుగా పనిచేయుటకు విగ్రహములను ఏర్పాటుచేసి నాడు (1 రాజులు 12:25-33). యాకోబు ద్వారా కలిగిన ఈ అబ్రాహాము సంతానమును పూర్తిగా సాతాను పాలనకు అప్పగించుటకు దేవుడు సిద్ధముగా లేడు. తాను నియంత్రించిన ప్రజలను ఒప్పించుట దేవుడు ఎదుర్కొనిన సవాలు. వారి ఆహారము కొరకు అందివ్వబడిన వస్తువులు విగ్రహముల కొరకు కాదు. ఇశ్రాయేలు రాజైన అహాబుకిచ్చుటకు, దేవుడు ఏలీయాను ఈ సందేశముతో పంపినాడు: "ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు నామాట ప్రకారముగాక, ఈ సంవత్సరములలో మంచైనను వర్షమైననుపడదని ప్రకటించెను" 1 రాజులు 17:1. "యెహోవాయే దేవుడు, యెహోవాయే దేవుడు" 1 రాజులు 18:39 అని ప్రజలు తెలిసికొనునట్లు, బయలు ప్రవక్తలపై తన శక్తిని బయలు పరచుటకు ఆయన సాధనముగా దేవుడు ఏలీయాను ఉపయోగించు కొనినాడు.

3. దేవుడు తన అధికారమును నిర్వహించుటకు చేయు కదలికలను గూర్చి అద్భుతములు చేయుటకు, సమాచారమును ఇశ్రాయేలు రాజులకు తెలుపు టకు ఎలీషా కున్న శక్తులన్నిటిని దేవుడు అతనికి అందించినాడు (2 రాజులు 2:9-12). ఇశ్రాయేలును క్రమపరచుటకు చివరిగా నాశనము చేయుటకు ఇద్దరు ప్రవక్తలు అన్యాధికారులకు దేవుని సందేశమును మోసికొనివచ్చినారు (1 రాజులు 19:15-18; 2 రాజులు 8:7-15). రాజైన యెహోయహాజుకు ఇవ్వబడిన సందేశముతో ఇశ్రాయేలీయుల పది గోత్రముల ఉనికిని పొడిగిం చుటకు దేవుడు చివరిగా ఎలీషాను ఉపయోగించినాడు (2 రాజులు 13:14-20). ఎలీషా మరణించిన తరువాత వంద సంవత్సరముల అనంతరం అష్షూరు ద్వారా పది గోత్రములు చెరకు కొనిపోబడినారు.

4. అన్య ప్రవక్తలందరూ తరచుగా మౌఖిక ప్రవక్తలుగా సూచించబడినారు; అయితే, "ఈ ధర్మశాస్త్ర వాక్యములు మోషే గ్రంథమందు సొంతముగా వ్రాయుట ముగించిన తరువాత మోషే యెహోవా నిబంధన మందసమును మోయు లేవీయులను చూచి ఆజ్ఞాపించిదేమనగా-మీరు ఈ ధర్మశాస్త్ర గ్రంథమును తీసికొని మీ దేవుడైన యెహోవా నిబంధన మందసపు ప్రక్కన ఉంచుడి. అది అక్కడ నీ మీద సాక్ష్యార్థముగా ఉండును" ద్వితి. 31:24-26. "తరువాత సమూయేలు రాజ్యపాలన పద్ధతిని జనులకు వినిపించి, ఒక గ్రంథమందు వ్రాసి యెహోవా సన్నిధిని దానినుంచెను" 1 సమూ. 10:25.

5. ఇతర ప్రవక్తలు ప్రజల కొరకు తాము పొందిన ప్రభువు మాటలను జాగ్రత్తగా వ్రాసి ఉంచినారు. యెహోయాషు కుమారుడైన యెరొబాము పాలన కాలములో హోషేయ ప్రవచించినాడు. దేవుని మాటలు ప్రజలందరికి అందించబడినవి; అయితే ముఖ్యముగా ప్రవక్తల యొక్క మౌఖిక సందేశము రాజులకు మాత్రమే అందించబడినది. హోషేయ రచనల ద్వారా దేవుని సందేశము ఇశ్రాయేలు మరియు యూదా రెండు రాజ్యముల కొరకైనది; అయితే పది గోత్రికుల ఆత్మీయ స్థితిపై ప్రధాన గురి ఉంచబడినది (హోషేయ 1:7; 5:5; 6:11). వారి అబద్ధములు, హింస మరియు అన్యజాతులతో వారి కలయికను బట్టి ఎఫ్రాయిము గోత్రము ఒంటిగా చేయబడినది (హోషేయ 7:8, 11; 9:16; 10:11; 12:1; 13:1).

"జనులు యెహోవాను విసర్జించి బహుగా వ్యభిచరించియున్నారు గనుక నీవు పోయి, వ్యభిచారము చేయు స్త్రీని పెండ్లాడి, వ్యభిచారము వలన పుట్టిన పిల్లలను తీసికొనుము" హోషేయ 1:2 దీని ద్వారా హోషేయ కథనందు దేవుని సందేశము తెలియజేయబడినది. ఇశ్రాయేలీయులకు విరుద్ధముగా దేవుని అభియోగము: "సత్యమును కనికరమును దేవుని గూర్చిన జ్ఞానమును దేశమందు లేవు" హోషేయ 4:1. "ఆదాము నిబంధన మీరినట్లు వారు నాయెడల విశ్వాస ఘాతకులై నా నిబంధనను మీరియున్నారు" హోషేయ 6:7. యాజకులు జ్ఞానములేని పాపులైనారు (హోషేయ 4:6-8). "మన రాజు దినమున అధిపతులు అతని ద్రాక్షారస బలముచేత మత్తిల్లి జబ్బుపడిరి; రాజుతానే అపహాసకులకు చెలికాడా యెను" హోషేయ 7:5. ఇశ్రాయేలు యొక్క దేవుని కథ మార్చబడలేదు; "తరువాత వారికి మేత దొరకగా వారు తిని తృప్తిపొందిరి; తృప్తిపొంది గర్వించి నన్ను మరచిరి" హోషేయ 13:6. "ప్రవక్తలు వారిని పిలిచినను బయలు దేవతలకు వారు బలులర్పించిరి, విగ్రహములకు దూపము వేసిరి" హోషేయ 11:2.

నోవహు దినములలో దేవుడు నిర్ణయించుకొనినట్లుగా, పది గోత్రములవారిని అష్షూరు చెరకు పంప నిర్ణయించుకొనినందున, ఆరోగ్యకరమైన కుటుంబము లను అభివృద్ధి పరచుటకు వారి జీవిత నాణ్యత తగినంతగా లేదు. వారి "జీవిత పెట్టె"నుండి పిల్లలు

ఎప్పటికి స్వతంత్రులుకారని దేవునికి తెలుసు. పెట్టెలు అనగా దేశసంస్కృతినిబట్టి వారి పుట్టుకలయొక్క పరిస్థితుల ద్వారా సృష్టింపబడినవి. ఈ వరుస పాఠముల కొరకు ఉపోద్ఘాతమును చూడండి. "కాగా కోపము తెచ్చుకొని నీకు రాజును నియమించితిని. క్రోధము కలిగి అతని కొట్టివేయుచున్నాను" హోషేయ 13:11.

6. "పెతూయేలు కుమారుడైన యోవేలునకు ప్రత్యక్షమైన యెహోవా వాక్కు" యోవేలు 1:1. ఇది "మేల్కొలుపు పిలుపు." దేవుడు క్షామమును, తెగుళ్ళను, ప్రజల భద్రత అవసరతను బెదిరించు అన్యులను అనుమతించినాడు. యోవేలు సందేశము; "సీయోనులో బాకా ఊదుడి, ఉపవాస దినము ప్రతిష్ఠిం చుడి, వ్రత దినము నియమించి ప్రకటన చేయుడి." యోవేలు 2:15. "ఒక వేళ ఆయన మనస్సు త్రిప్పుకొని పశ్చాత్తాపపడి.....మీకు దీవెనగా అనుగ్రహిం చును." యోవేలు 2:14.

వాగ్దాన రూపములో ఉన్న వారికవసరమైన దీవెనలు, "అంతరంగ/బాహ్య పురుషుని" సహజావసరతలన్నిటిని తృప్తిపరచుట కొరకైనవి; "తరువాత నేను సర్వజనుల మీద నా ఆత్మను కుమ్మరింతును" యోవేలు 2:28. అపో. కార్య. 2:17-21 చూడండి. మెస్సీయ వచ్చిన తరువాత ఈ వాగ్దానము నెరవేర్చ బడినది. ఆయన దేవుని రాజ్యమును ప్రకటించినాడు; క్రొత్తనిబంధన కొరకు జీవనియమములను తెలిపినాడు; ప్రజలందరికొరకు ప్రాయచ్చిత్తార్థబలిగా తన జీవితమును ఇచ్చి, తండ్రిచేత మహిమ పరచబడినాడు. ఆ వాగ్దానము పరిశుద్ధాత్మ సహవాసమును గూర్చినది (యోహాను 7:37-40). ఈ విషయము వద్ద, దైవత్వములోని ముగ్గురు వ్యక్తులు, "క్రీస్తునందు" దేవుని పిల్లలతో "నిమిష నిమిషము" మమేకమవు తున్నారు. 2 కొరింథీ. 13:14; 1 పేతురు 1:2 చూడండి. వారింక, పగలు, రాత్రి ప్రతి నిమిషము, విశ్వాసులైన క్రైస్తవుల కొరకు వారితో ఉంటున్నారు. దేవునికి స్తోత్రము!

7. తెకోవలో పశుల కాపరులలో ఒకడైన ఆమోసు ద్వారా పది గోత్రములకు దేవుడు ఈ సందేశమును పంపినాడు. "యెహోవా మాట ఆలకించుము- ఇశ్రాయేలీయులను గూర్చి ప్రవచింపకూడదనియు ఇస్సాకు సంతతి వారిని గూర్చి ప్రవచింపకూడదనియు ఇస్సాకు సంతతి వారిని గూర్చి మాట జార విడువ కూడదనియు నీవు ఆజ్ఞ ఇచ్చుచున్నావే యెహోవా సెలవిచ్చున దేవమనగా-నీ భార్య పట్టణమందు వేశ్యయగును, నీ కుమారులును, కుమార్తెలును ఖడ్గము చేత కూలుదురు, నీ భూమి నూలుచేత విభాగింప బడును, నీవు అపవిత్రమైన దేశమందు చత్తువు. అవశ్యముగా ఇశ్రాయేలీ యులు తమ దేశము విడిచి చెరగొనబడుదురు" ఆమోసు 7:16, 17. ఇశ్రాయేలు పాపములు వారి దేశ సంస్కృతిలో పొందుపరచబడినవి. పాపము వారి విలువ పద్ధతిని అధిగమించినది; కాబట్టి జీవము కాని మరణము వారి సంస్కృతి అయినది. ఆమోసు 8:4-6; రోమా 5:21 చూడండి.

8. యాకోబు సహోదరుడైన ఏశావు సంతానమును గూర్చి ఓబద్యా ప్రభువునుండి దర్శనమును పొందినాడు. వారి సహోదరులైన ఇశ్రాయేలు సంతానమును ఆదరించు రీతిని గూర్చి దేవుడు ఏదోమీయులను హెచ్చరించినాడు (ఓబద్యా 12). తన ప్రజలను త్రొక్కునట్లు దేవుని చేత అనుమతించబడిన ఇశ్రాయేలీ యుల పొరుగువారి కొరకు ఆమోసు కూడ దేవుని నుండి సందేశమును పొందినాడు (ఆమోసు 1:3, 6, 9, 13; 2:1). దేవుడు దేశములన్నిటిపైనా ప్రభువైయున్నాడు. ఆయన అన్ని దేశములలోని ప్రజలందరిని ప్రేమిస్తు న్నాడు. దేవుడు అబ్రాహాముకు చేసిన తన వాగ్దానము ప్రకారము వారికి నూతన నిబంధనను అనుగ్రహించు దీర్ఘకాలిక ప్రణాళికను కలిగి ఉన్నాడు. తన ప్రజలను క్రమపరచుటకు ఆయన ఈ చెడ్డ దేశములను ఉపయోగించు కొనినాడు (రోమా 9:16-24).

9. "నీనెవె పట్టణస్థుల దోషము నా దృష్టికి ఘోరమాయెను గనుక నీవు లేచి నీనెవె మహా పట్టణమునకు పోయి దానికి దుర్గతి కలుగునని ప్రకటింపుము" యోనా 1:1 అని దేవుడు యోనాకు ఆజ్ఞాపించినాడు. "ఈ నీనెవెవారు తమ చెడు నడ తలను మానుకొనగా వారు చేయుచున్న క్రియలను దేవుడు చూచి పశ్చాత్తప్తుడై వారికి చేయుదునని తాను మాట ఇచ్చిన కీడు చేయక మానెను" యోనా 3:10.

10. నీనెవె వారి మారుమనస్సు అలాగే ఉండలేదు. నీనెవెకు సంబంధించి ఇంకా మరొక ప్రవక్త, నహూము ద్వారా దేవుడొక సందేశమును పంపినాడు. ఆ సందేశము ఈ గమనిక కలిగియున్నది. "యెహోవా ఉత్తముడు, శ్రమదిన మందు ఆయన ఆశ్రయ దుర్గము, తనయందు నమ్మికయుంచువారిని ఆయన ఎరుగును. ప్రళయజలమువలె ఆయన ఆ పురస్థానమును నిర్మూ లము చేయును, తన శత్రువులు అంధకారములో దిగువరకు ఆయన వారిని తరుమును" నహూము 1:7, 8. పాత నిబంధనలో ఆయన ఎదుర్కొనిన సందర్భముల నుండి మనము దేవుని పూర్తి స్వభావమును ఎరిగియుంటిమి. "క్రీస్తునందలి ఆత్మీయ ఆశీర్వాదములన్నిటిని" మరియు మోషే ధర్మశాస్త్రము వంటి "చట్టము" నుండి స్వేచ్ఛను క్రైస్తవులు అనుభవించుటవలన, కొంతమంది తీర్పు దినమును సూచిస్తూ "కృపచేత రక్షించబడితిమి" అని నమ్ముచున్నారు. మన పాత నిబంధన అధ్యయనము నుండి మనము మన తండ్రియైన దేవుని గూర్చి తెలిసికొనవలసిన అవసరమున్నది (రోమా 15:4; హెబ్రీ. 12:28, 29). యేసు ప్రత్యక్షమైనప్పుడు దేవుని ప్రజలకు కృప

ఉంటుంది, అయితే తీర్పు దినమున అంశము "మన క్రియలు" 2. కొరింథీ 5:10; 1 పేతురు 1:13. ఇది నిజముగా మనస్సుపెట్టి ఆలోచించవలసిన విషయము, అయితే వ్యత్యాసముగా వున్న ప్రతి జీవాత్మ కొరకు దానిని ఎలా నిర్వర్తించవలెనో దేవునికి మరియు యేసుకు నిశ్చయముగా తెలియును. మత్తయి 25:14-30; లూకా 19:11-27; యోహాను 5:28-30 చూడండి.

11. ఇశ్రాయేలులో ముఖ్యపట్టణమైన సమరయ మరియు యూదా ముఖ్య పట్టణమైన యెరూషలేము సంస్కృతిలో ఉన్న తప్పును గూర్చినదే మికా దర్శనము. న్యాయమును పణముగా పెట్టి వ్యాపారము చేయుట వారి పాప మని దేవుని ఫిర్యాదు. **"మేలు నసహ్యించుకొని కీడు చేయ నిష్టపడుదురు"** మికా 3:2 అని దేవుడు ప్రకటించినాడు. వారు పేదలను దోచుకుంటారు ఎందుకంటె, అది "వారి స్వాధీనములో ఉన్నది" మీకా 2:1. కీడు మేలని వారు నిర్ణయించుకొనినారు. వారి మనస్సాక్షి పనికి విరుద్ధముగా వారి దుష్ట క్రియలను గూర్చి దోషముననుభవించుటకు వారి హృదయములను కఠిన పరచుకొనినారు. వారు చెడును న్యాయబద్ధము చేసినారు, రాజకీయ నాయ కులు ఎన్నుకొను "పెద్ద వ్యాపారము" ఉన్నచోట అది తీవ్రమైన రోగము.

12. "శిక్షను గూర్చిన వార్తను శిక్షను నిర్ణయించిన **వా**నిని గూర్చిన వార్తను ఆలకించుడి" మీకా 6:9 అను మీకా దర్శనము ద్వారా దేవుడు ఇశ్రాయేలీయులను హెచ్చరించిన సమయములో, యూదా యెరూషలేమునకు సంబంధించి యెషయా తన దర్శనములను పొందినాడు. యూదా, ఇశ్రాయేలు మరియు ఇతర దేశముల సమూహమునకు దేవుని నుండి యెషయాకు వచ్చిన సందేశము ఆయన గొప్ప అధికార శక్తిని తెలియజేస్తుంది. **"ఇశ్రాయేలీయుల రాజైన** యెహోవా వారి విమోచకుడైన సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నేను మొదటి వాడను కడపటివాడను **నేను** తప్ప ఏ **దేవుడును లేడు**" యెషయా 44:6. అబ్రాహాము నుండి యాకోబు సంతానము ద్వారా జనసంద్రమైన దేవుని రాజ్యము వారి రాజుగా దేవుని తిరస్కరించినప్పటికి, ఆయన "ఇశ్రాయేలు రాజు." తన ప్రజలను శిక్షించుటకు ఇతర ఇరుగు పొరుగు రాజ్యములను ఆయన ఎలా ఉపయోగించుకొనినాడో, మొదట ముప్పై తొమ్మిది అధ్యాయములలో బయలు పరచుట ద్వారా యెషయా దర్శనములు "రాజులకు రాజు"గా దేవుని ప్రదర్శించినవి. తరువాత ఆయన శక్తిని అష్షూరుపై చూపించినట్లు వారిపై కూడ చూపించినాడు.

ఉదాహరణకు, "దమస్కు యొక్క ఐశ్వర్యమును షోమ్రోను దోపుడు సొమ్మును" యెషయా 8:4 అష్షూరు తీసికొని పోతుందని అధికారికముగా చెప్పుటకు దేవుడు యెషయాను పంపినాడు. అష్షూరు రాజైన సన్హెరీబు, యెరూషలేములో రాజైన హిజ్కియాను ఎదుర్కొనుటకు సిద్ధపడినప్పుడు, అష్షూరుకు వ్యతిరేకముగా దేవుని నుండి వచ్చిన దీర్ఘసందేశమును యెషయా తెలియజేసినాడు. యెషయా 37:22-35 చూడండి. "అంతట యెహోవా దూత బయలుదేరి అష్షూరు వారి దండుపేటలో లక్షయెనుబదియైదు వేల మందిని మొత్తెను" యెషయా 37:36.

దేవుడు దూరమున ఉండువాడు మరియు సమీపమున ఉండువాడు. "మహాఘనుడును మహోన్నతుడును పరిశుద్ధుడును నిత్యనివాసియునైనవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు-నేను మహోన్నతమైన పరిశుద్ధ స్థలములో నివసించు వాడను అయినను వినయము గలవారి ప్రాణమును ఉజ్జీవింప జేయుటకును నలిగిన వారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును వినయ ముగల వారి యొద్దను దీనమనస్సుగలవారియొద్దను నివసించుచున్నాను" యెషయా 57:15. దేవుని రాజ్యము, దేవుని ద్వారా ఉజ్జీవింపజేయబడిన "వాగ్దాన పిల్లలై," "ఆత్మనందు దీనులై విరిగి నలిగినవారి"లో కనుగొనబడు తుంది. నలభైయవ అధ్యాయము నుండి ప్రారంభమయిన దేవుని సందేశపు సారాంశము ఓదార్పు మరియు నిరీక్షణయైయున్నది. ఈ సందేశము, "మెస్సీయ" రాకనందు నిరీక్షణ ఉన్న మొదటి భాగమంతటా వెదజల్లబడి యున్నది. ఈ పాఠమును ముగించుటకు యిర్మీయా, యెహెజ్కేలు నుండి క్లుప్త ప్రకటనలు ఎన్నుకొనబడినవి.

13. "యెహోవా దృష్టికి నీతిననుసరించుచు, ...సరిగా ప్రవర్తించిన" 2 దిన. 34:2 యోషీయా ముప్పై ఒకటవ సంవత్సరపు పాలనాకాలములో యిర్మీయా, జెఫన్యాలు యూదాకు దేవుని వాక్యము ప్రకటించుట ప్రారంభించినారు. అది ఆయన పాలనలో "మోషే ద్వారా యెహోవా దయచేసిన ధర్మశాస్త్రముగల గ్రంథము యాజకుడైన హిల్కీయాకు కనబడెను." 2 దిన. 34:14. "రాజు విని తన వస్త్రములను చింపుకొని"నాడు 2 దిన. 34:19. అతని తండ్రియైన ఆమోను, తాతయైన మనష్షే యెరూషలేము మరియు యూదాకు వ్యతిరేక ముగా, తిరుగులేని విధముగా దేవుని ఉగ్రతను ప్రేరేపించినారు. జెఫన్యా ద్వారా దేవుని వాక్కు చూడండి: "ముష్కరమైనదియు భ్రష్టమైనదియు అన్యా యము చేయునదియునగు పట్టణమునకు శ్రమ. అది దేవుని మాట ఆల కించదు, శిక్షకు లోబడదు, యెహోవాయందు విశ్వాసముంచదు, దాని దేవుని యొద్దకు రాదు" జెఫన్యా 3:1, 2. "ఆలకించుడి నేను ఈ స్థలము మీదికిని దాని కాపురస్థులమీదికిని యూదా రాజు సముఖమున చదివి వినిపింపబడిన గ్రంథమునందు వ్రాయబడియున్న శాపములన్నిటిని రప్పించెదను"

2 దిన. 34:24 అను సందేశమును యోషీయా హుల్దా ప్రవక్త్రిని ద్వారా విన్నాడు. ద్వితియోపదేశకాండము 28:15-68లో మోషే ద్వారా ఏమి వ్రాయబడినదో దానిని యోషీయా చదివియున్నాడు.

ప్రవక్తయైన హబక్కూకు, ధర్మశాస్త్రమునకు సమాంతరమైన హింస, అన్యాయము, వివాదములను గూర్చి దేవునికి పిర్యాదు చేసినాడు (హబక్కూకు 1:2-4). దేవుని స్పందన చూడండి: "అన్య జనులలో జరుగునది చూడుడి, ఆలోచించుడి, కేవలము విస్మయము నొందుడి. మీ దినములలో నేనొక కార్యము జరిగింతును, ఆలాగు జరుగునని ఒకడు మీకు తెలిపినను మీరతని నమ్మికయుందురు. ఆలకించుడి, తమవి కాని ఉనికిపట్టులను ఆక్రమించవలెనని భూదిగంతముల వరకు సంచరించు ఉద్రేకముగల క్రూరులగు కల్దీయులను నేను రేపుచున్నాను" హబక్కూకు 1:5, 6.

యిర్మీయా తన తల్లి గర్భమునందుండగానే దేవుడు అతనిని "జనములకు ప్రవక్తగా" నియమించినాడు (యిర్మీయా 1:5). "యూదా రాజుల యొద్దకు గాని ప్రధానుల యొద్దకుగాని యాజకుల యొద్దకుగాని దేశనివాసుల యొద్దకు గాని, ఈ దేశమంతటిలో నీవెక్కడికి పోయినను, ప్రాకారముగల పట్టణముగాను ఇనుప స్తంభముగాను ఇత్తడి గోడలుగాను నీవుండునట్లు ఈ దినమున నిన్ను నియమించియున్నాను. వారు నీతో యుద్ధము చేతురు గాని నిన్ను విడిపించుటకు నేను నీకు తోడైయున్నందున వారు నీపైని విజయము పొందజాలరు; ఇదే యెహోవా వాక్కు" యిర్మీయా 1:18, 19. ఈ విధముగా యిర్మీయా దేవునికి ప్రాతినిధ్యం వహించాడు. హబక్కూకు ఇవ్వబడిన దేవునివాక్యము నెరవేరువరకు, దెబ్బలు, చెరసాల, అవమానముల ద్వారా యిర్మీయా ధైర్యస్తుడైనాడు.

మనమడుగవలసిన ప్రశ్నయేమనగా, తన పిల్లలుగా ఉండుటకు సృజించిన ప్రజలను తుడిచివేయుటకు దేవునికి చివరిగా కారణమైన అంశమేమిటి?" యెరూషలేమును నాశనము చేసి, మిగిలిన ప్రజలను చెరకు తీసికొనిపోవుటకు దేవుడు బబులోనీయులను అనుమతించక ముందు, ఆయన యూదాను ఎలా చూచాడు అను దానికి క్రిందివ్వబడిన కొన్ని దేవుని వివరణలు.

యిర్మీయా 2:11-13. "దైవత్వములేని తమ దేవతలను ఏజనమైనను ఎప్పుడైనను మార్చు కొనెనా? అయినను నా ప్రజలు ప్రయోజనము లేని దానికై తమ మహిమను మార్చుకొనిరి. ఆకాశమా, దీనిబట్టి విస్మయపడుము, కంపించుము, బొత్తిగా పాడైపొమ్ము, ఇదే యెహోవా వాక్కు. నా జనులు రెండు నేరములు చేసియున్నారు; జీవజలముల ఊటనైన నన్ను విడిచియున్నారు, తమకొరకు తొట్లను, అనగా బద్దలై నీళ్ళు నిలువని తొట్లను తొలిపించుకొనియున్నారు."

4:22. "నా జనులు అవివేకులు వారు నన్నెరుగరు, వారు మూఢులైన పిల్లలు వారికి తెలివిలేదు, కీడు చేయుటకు వారికి తెలియును గాని మేలు చేయుటకు వారికి బుద్ధి చాలదు."

5:27-29. "పంజరము పిట్టలతో నిండియుండునట్లు వారి యిండ్లు కపట ముతో నిండియున్నవి. దాని చేతనే వారు గొప్పవారును ఐశ్వర్య వంతులును అగుదురు. వారు క్రొవ్వి బలిసియున్నారు, అంతేకాదు అత్యధికమైన దుష్కార్యములు చేయుచున్నారు, తండ్రిలేనివారు గెలవకుండునట్లు వారి వ్యాజ్యమును అన్యాయముగా తీర్చుదురు, దీనుల వ్యాజ్యమును తీర్పునకు రానియ్యరు. అట్టి వాటిని చూచి నేను శిక్షింపకయుందునా? అట్టి జనులకు నేను ప్రతిదండన చేయ కుందునా?"

6:15. "వారు తాము హేయక్రియలు చేయుచున్నందున సిగ్గుపడవలసి వచ్చెను గాని వారు ఏ మాత్రమును సిగ్గుపడరు; అవమానము నొందితిమని వారికి తోచనేలేదు."

11:10, 11. "వారి పితరులతో నేను చేసిన నిబంధనను ఇశ్రాయేలు వంశస్తు లును యూదా వంశస్తులును భంగము చేసియున్నారు. కాబట్టి యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు-తాము తప్పించుకొన జాలని కీడు వారి మీదికి రప్పింప బోవు చున్నాను, వారు నాకు మొఱ్ఱపెట్టినను నేను వారి మొఱ్ఱను వినకుందును."

"అయిదవ నెల పదియవ దినమున, అనగా బబులోను రాజైన నెబుకద్రెజరు ఏలుబడియందు పందొమ్మిదవ సంవత్సరమున బబులోను రాజు ఎదుట నిలుచు నెబూజరదానను రాజదేహ సంరక్షకుల యధిపతి యెరూషలేమునకు వచ్చెను. అతడు యెహోవా మందిరమును రాజు నగరును యెరూషలేములోని గొప్పవారి ఇండ్లనన్నిటిని కాల్చివేసెను. మరియు... యెరూషలేము చుట్టునున్న ప్రాకారములన్నిటిని పడగొట్టిరి" యిర్మీయా 52:12-14. ఇశ్రాయేలీయులు పాడునట్లు ఒక కీర్తన వ్రాయుమని దేవుడు మోషేకు చెప్పినాడు. కాబట్టి ఇది జరిగినప్పుడు, దాదాపు వెయ్యి సంవత్సరముల ముందు దేవుడు ముందుగా చెప్పిన దానిని వారు జ్ఞాపకము చేసికొనినారు. మన పరలోక తండ్రిని గూర్చి క్రైస్తవులు దీనిని తెలిసికొనవలసి యున్నది; "యెహోవా దానిని చూచెను తన కుమారులమీదను కుమార్తెల మీదను క్రోధపడెను వారిని అసహ్యించు కొనెను. ఆయన ఇట్లనుకొనెను. నేను వారికి విముఖుడనై వారి కడపటి

స్థితియేమగునో చూచెదను వారు మూర్ఖచిత్తము గలవారు విశ్వాసములేని పిల్లలు" ద్వితి. 32:19, 20.

అష్షూరు వారి ద్వారా చెరకు కొనిపోబడిన పదిగోత్రముల పట్ల, ఆదరణకు భిన్నముగా యూదా ప్రజల కొరకు దేవుని ప్రణాళిక ఉన్నది. ఇశ్రాయేలీయులు తమ స్వంత ప్రాంతమునకు తిరిగివచ్చు వాగ్దానము కలిగిలేరు (ఆమోసు 9:8). అన్య దేశములలో ఉన్న ప్రజలవలె అలాంటి నిరీక్షణే వారు కలిగియున్నారు (హోషేయా 3:4, 5). దావీదుతో దేవుడు చేసిన నిబంధనయందు వారినిరీక్షణ ఉన్నది; "నీ మట్టుకు నీ సంతానమును నీ రాజ్యమును నిత్యము స్థిరమగును, నీ సింహాసనము నిత్యము స్థిరపరచబడును అనెను" 2 సమూయేలు 7:16. చెరపట్టబడిన యూదులలో ఒకడైన దానియేలు, నెబుకద్నెజరు కలను వివరించుచుండగా ఇలా ప్రకటించినాడు: "ఆ రాజుల కాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించును. దాని కెన్నటికిని నాశనము కలుగదు, ఆ రాజ్యము దాని పొందిన వారికి గాక మరెవరికిని చెందదు; అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగములవరకు నిలుచును" దానియేలు 2:44. దానియేలు కల భావము ప్రకారము, నాలుగవ రాజ్యపు పరిపాలన కాలములో ఇది సంభవించును (దానియేలు 7:17). బబులోను మొదటి రాజ్యము, తరువాత పారసీకులు వారిని అనుసరించి గొప్ప అలెగ్జాండరు రాజ్యము (దానియేలు 8:17-22), రోమా నాలుగవ రాజ్యము, దానిలో క్రీస్తును పంపుట ద్వారా దావీదునకు చేసిన వాగ్దానమును దేవుడు నెరవేరుస్తాడు (దానియేలు 7:13, 14; లూకా 1:30-33; అపో. కార్య. 2:36).

యెహెజ్కేలు చెరలో ఉన్న యూదులకు దేవుని ప్రవక్తగా ఉన్నాడు; అయితే క్రీ॥పూ॥ 605లో నెబుకద్నెజరు మొదటి గుంపును బబులోనుకు తీసికొని వెళ్ళినప్పుడు ఇతడు యూదాలో యువకుడై యున్నాడు. క్రీ॥పూ॥ 597లో రెండవ గుంపుతో యూదా రాజైన యెహోయాకీనును నెబుకద్నెజరు చెరకు తీసికొని వెళ్ళినాడు. 2 రాజులు 24:14, 15 చూడండి. యెహెజ్కేలు వారిలో ఉన్నాడు. సిద్కియా దురదృష్టవంతులైన యూదులపై పదకొండు సంవత్సరములు రాజుగా విడిచిపెట్టబడినాడు; అయితే వారు చివరకు నెబుకద్నెజరునకు ఎదురు తిరిగినారు. దేవుడు యూదుల చెరను మరియు యెరూషలేము నాశనమును అధికారికము చేసినప్పటికి ఆయన ఇంకా వారి రాజే; కాబట్టి యెహెజ్కేలు ఐదు సంవత్సరములు చెరలో ఉన్న తరువాత, యెరూషలేములో మిగిలియున్న వారితో మాట్లాడుటకు నిరంతరము అతనికి దేవుడు ప్రవచనములను ఇచ్చినాడు.

> *మరియు యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను. నరపుత్రుడా, ప్రకటింపుము; ఇశ్రాయేలీయుల దేశమునకు అంతమువచ్చియున్నది, నలుదిక్కుల దేశమునకు అంతము వచ్చేయున్నదని ప్రభువగు యెహోవా సెలవిచ్చుచున్నాడు; ఇప్పుడు నీకు అంతము వచ్చేయున్నది. నా కోపము నీ మీద తెప్పించు నీ ప్రవర్తనను బట్టి నీకు తీర్పు తీర్చి, నీవు చేసిన సమస్త హేయకృత్యముల ఫలము నీ మీదికి రప్పించుచున్నాను. నీ యెడల కటాక్షముంచకయు కనికరము చూపకయునుందును, నేను యెహోవానైయున్నానని నీ వెరుగునట్లు నీ ప్రవర్తన ఫలము నీవు అనుభవింప జేసెదను, నీ హేయకృత్యములు నీ మధ్యనే యుండనిత్తును. యెహె. 7:1-4*

> *ప్రభువగు యెహోవా సెలవిచ్చినదేమనగా-తమ కడుపునింపుకొను ఇశ్రాయేలీయుల కాపరులకు శ్రమ, కాపరులు గొఱ్ఱెలను మేపవలెనుగదా. యెహె. 34:2*

> *ప్రభువగు యెహోవా సెలవిచ్చినదేమనగా- ఇదిగో నేను నేనే నా గొఱ్ఱెలను వెదకి వాటిని కనుగొందును... ఆయా జనములలో నుండి వాటిని తోడుకొని వచ్చి, ఆయా దేశములలో నుండి వాటిని సమకూర్చి వాటి స్వదేశములోనికి వాటిని తెచ్చి... మేపెదను. యెహె. 34:11, 13*

డెబ్బది సంవత్సరముల తరువాత దేవుడు చెరనుండి యూదులను తిరిగి యెరూషలేమునకు తీసికొనివస్తాడు (యిర్మీయా 25:11-13; యెహెజ్కేలు 11:17, 18). చెరలో యూదులకు పుట్టిన పిల్లల యొక్క "జీవితపు పెట్టి"పై సాతాను పట్టు తొలగించుటకు, యూదులలో అభివృద్ధిచెందిన దుష్టసంప్రదాయమును తొలగించు టకు డెబ్బై సంవత్సరములు పడుతుందని దేవునికి తెలుసును (దానియేలు 9:1, 2).

> *పారసీకదేశపు రాజైన కోరెషు ఏలుబడిలో మొదటి సంవత్సరమందు యిర్మీయా ద్వారా పలుకబడిన తన వాక్యమును నెరవేర్చుటకై యెహోవా పారసీకదేశపు రాజైన కోరెషు మనస్సును ప్రేరేపింపగా అతడు తన రాజ్యమందంతట చాటింపు చేయించి వ్రాత మూలుగా ఇట్లు ప్రకటన చేయించెను. పారసీక దేశపు రాజైన కోరెషు ఆజ్ఞాపించున దేమనగా- ఆకాశమందలి దేవుడైన యెహోవా లోకమందున్న సకల జనములను నాశనము చేసి, యూదా దేశమందున్న యెరూషలేములో తనకు మందిరమును కట్టించమని నాకు ఆజ్ఞ ఇచ్చియున్నాడు. ఎజ్రా 1:1, 2*

ఆయన కొరకు "యెరూషలేములో మందిరము నిర్మించుట" కొరకు దేవుడు ప్రవక్తలైన హగ్గయి, జకర్యాలను ఉపయోగించుట కొనసాగించినాడు (ఎజ్రా 5:1, 2). దేవుడు యూదాలోని యెరూషలేమునకు మిగిలిన యాకోబు సంతతిని తీసికొనివచ్చి నాడు. ఆయన మరొక దేవాలయమును నిర్మించినాడు, దానిలోవారు లేవీయ యాజ కత్వము క్రింద ఆరాధనలో ఆయనను సంధింపవచ్చును. విగ్రహాలను ఆరాధించు వారి పోకడను వారు జయించినారు; అయితే దేవుడు కొన్ని అనైతిక అభ్యాసములను గూర్చి కొన్ని తీవ్రమైన నిందలతో మలాకీని పంపించినాడు:

> *మీ మాటల చేత మీరు యెహోవాను ఆయాస పెట్టుచు, దేనిచేత ఆయనను ఆయాస పెట్టుచున్నామని మీరగుడుచున్నారే- దుర్మార్గులు యెహోవా దృష్టికి మంచివారు, వారియందు ఆయన సంతోషపడును, లేక న్యాయకర్తయైన దేవుడు ఏమాయెను అని చెప్పుకొనుట చేతనే మీరాయనను ఆయాసపెట్టుచున్నారు. మలాకీ 2:17*

*యెహోవానైన నేను మార్పులేని వాడను గనుక యాకోబు సంతతివారైన మీరు లయము కాలేదు. మీ పితరుల నాట నుండి మీరు నా కట్టడలను గైకొనక వాటిని త్రోసివేసితిరి; అయితే మీరు నా తట్టు తిరిగిన యెడల నేను మీ తట్టు తిరుగుదునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవియ్యగా మలాకీ 3:6*

దేవుడు "రాజుల రాజు ప్రభువుల ప్రభువు," ఆయన సర్వశక్తిమంతుడైన దేవుడు. ప్రవక్తలను ఉపయోగించుట ద్వారా తన రాజ్యమును ఎలా నిర్వహిస్తున్నాడను దానిని గూర్చి ఈ కథలలో తెలియజేయబడినట్లుగా ఆయన ప్రేమను, ఓర్పును చూచుట ఎంత అద్భుతము. క్రైస్తవులు ఇప్పుడు, దేవుని కుమారులు అను స్థాయితో ఆయన రాజ్యములో ఉన్నారు; "అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది, దైవ కృప కలిగియుందము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదము, ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు" హెబ్రీ. 12:28, 29. ఆయనయందు లేక ఆయన నిబంధనలయందు విశ్వాసములేని ఒక ప్రత్యేకగుంపు ప్రజలు ఆయనకు తెలిసినప్పుడు, దేవుడు "దహించు అగ్ని"అని ఈ పాత నిబంధనల పఠనముల నుండి మనము నిజముగా అర్థము చేసికొనియున్నాము. మన వ్యక్తిగత అధ్యయనములో, ప్రవక్తలుగాదేవుడు ఉపయోగించుకొనిన ప్రజలను మన మనస్సుల నుండి తీసివేసి ఆ పరిస్థితులలో దేవుడేమి మాట్లాడుచున్నాడో మనము వినవలెను.

అనేక సందర్భములో, దేవుడు ఇశ్రాయేలీయులతో చెప్పిన అవే సంగతులను క్రైస్తవులతో చెప్పుచున్నాడు. నూతన నిబంధన రచయితల ద్వారా పరిశుద్ధాత్మ అవేశ మును బట్టి యేసుక్రీస్తు ద్వారా ఆయన మనతో మాట్లాడుచున్నాడు. దేవుడు మార్పులేని వాడు. చెడు ఇంకా చెడే, మంచి మంచే, "ఆదామునందు" ప్రజలందరము మంచి చెడులను వివేచించు సామర్థ్యమును పొందియున్నాము; కాబట్టి పరిపక్వత చెందిన ప్రజలందరు మంచిని ఎన్నుకొనవలసిన బాధ్యత కలిగియున్నారు. దేవుని సహవాసము నుండి ఆదాము హవ్వలు వెళ్ళగొట్టబడిన దగ్గర నుండి దేవునికి మానవులకు మధ్య సంబంధములో మార్పేమిలేదు. ఏదెను తోటలో ఆయన మనుష్యులతో కలిగి ఉన్న సహవాసపు స్థాయిని పునరుద్ధరించాలని దేవుడు కోరుకొంటున్నాడు, అయితే ప్రజలు "చెడ్డదాని నసహ్యించుకొని మంచి దానిని హత్తుకొనియుండుట" రోమా 12:9 నేర్చు కొనవలెను.

ప్రవక్తల సమయము గతించిపోయినది ఇశ్రాయేలీయులకు చివరి ప్రవక్తయైన యేసుక్రీస్తు దేవుని ఇశ్రాయేలు" గలతీ. 6:16, అయిన సంఘము కొరకు రాజు మరియు ప్రధానయాజకునిగా తన తండ్రియైన దేవునికి ఇప్పుడు సేవచేస్తున్నాడు. తన తండ్రి కొరకు యేసు కడుతున్న సంఘము లోకములో నుండి బయటకు పిలవుబడినవారు. మనము జ్యేష్ఠుల సంఘము (హెబ్రీ. 12:22-24). హెబ్రీ పత్రిక పొందిన క్రైస్తవులు, హెబ్రీ గ్రంథకర్త వాడిన "ప్రథమ ఫలములు" అను మాట యొక్క గుర్తింపును అర్థము చేసికొనియున్నారు. నిర్గమ. 4:22; 13:11-13; సంఖ్యా. 3:11-13, 40, 41 చూడండి.

క్రొత్తనిబంధన సిద్ధపరచబడుచుండగా మరియు సంఘము ఒక స్థాయిలో పరిపక్వత చెందునంత వరకు సంఘ సభ్యులతో మాట్లాడుటకు దేవుడు ప్రవక్తలను ఉపయోగించినాడు (1 కొరింథీ. 14:1-5; ఎఫెసీ. 4:10-16). కొంత కాలము తరువాత సంఘ నాయకత్వము అపొస్తలుల నుండి పెద్దలకు బదిలీ చేయబడినది. (అపొ. కార్య. 4:36, 37; 11:30; 14:23; 15:22; ఫిలిప్పీ. 1:1).

తరువాతి పాఠము లేవీయ యాజకత్వమును, ఇశ్రాయేలు రాజ్యమును, రాజులు మరియు ప్రవక్తలను దేవుడు ఉపయోగించుట యొక్క సంక్షేపమైయున్నది. ఆయన నిబంధనలలో దేవుడు వాగ్దానము చేసివాటన్నిటిని నెరవేర్చుటకు మెస్సీయ వచ్చువరకు దాస్యములో నుండి యాకోబు పిల్లలను బయటకు తెచ్చుటకు ఐగుప్తుకు మోషేను తిరిగి పంపిన కాలము నుండి తన శేషమై ప్రజలలో భూమిపై ఆయన రాజ్యమును నిర్వహించుటకు వీరంతా ఆయన సాధనములు. ఇస్సాకు యాకోబుల ద్వారా అబ్రాహాము సంతానములలో ఆయన చూడవలెనని కోరుకొనిన యోగ్యమైన జీవితమును గూర్చి దేవుడు చెప్పుట మనము వినవలెననునది తరువాత పాఠము యొక్క ప్రధాన గురి. ప్రజలలో ఈ యోగ్యమైన జీవితము కనుగొనబడిన చోట దేవుని చిత్తము నెరవేర్చబడుతుంది; కాబట్టి పాతనిబంధనలో అక్కడే మనము దేవుని రాజ్యమును కనుగొంటాము.